





# ఆదిలాబాద్ సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం 30 మార్చి 2025 పేజీలు 05

☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్


# ప్రజావాణిలో

## సింగరేణి భూసంబంధిత సమస్యలపై

# సమగ్ర విచారణ

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఒక నెల లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు శ్రీనివాస్, దేవేందర్, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమాన్ని మండల, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని సింగరేణి పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి సింగరేణి సంస్థ అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి ఓపెన్కాస్టు ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం గుత్తేదారుపల్లె గ్రామంలో భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితులకు నిబంధనల ప్రకారం అర్హులైన వారికి నష్టపరిహారం త్వరగా అందించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించి ఆక్రమణకు పాల్పడిన అనర్హులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా అక్రమణలను తొలగించాలని తెలిపారు. నష్టపరిహారం కొరకు తప్పుడు వివరాలతో వచ్చిన దరఖాస్తుల పై తగు చర్యలు తీసుకోవాలని, సింగరేణి భూములు ఆక్రమణ గురైనట్లయితే సంబంధిత అధికారుల ద్వారా క్షేత్రస్థాయి నివేదిక రూపొందించి, తద్వారా ఆక్రమణలు తొలగించే విధంగా సింగరేణి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములు, ఆస్తి పన్ను లను ఎలాంటి బకాయి లేకుండా పూర్తిగా



చెల్లించాలని, సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు సంతోష్, రెవెన్యూ అధికారులు, సంబంధితఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు

# పటిష్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,మార్చి 29,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు ఎస్.పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి



జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో రోడ్డు ప్రమాదాల నివారణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ( మిగితా...2లో )






## జిల్లాలో విజయవంతంగా

# ఆరోగ్య పాఠశాలలు

**- స్కాచ్ అవార్డుకు ఎంపిక**





**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా పాలనాధికారి రాజర్షి షా రూపకల్పనలో శ్రీకారం చుట్టి రాష్ట్రంలోనే అదిలాబాద్ జిల్లాలో తొలిసారిగా ఆరోగ్య పాఠశాలను బాలల దినోత్సవం నాడు ప్రారంభించి ఆరు సూత్రాల పై విద్యార్థులకు అవగాహన కల్పించి,విద్యార్థుల జీవన శైలిలో ఎన్నో మార్పులను తెచ్చిన ఈ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నది. జిల్లా పాలనాధికారి నేతృత్వంలో శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమం జిల్లాల్లోని అన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసేందుకు , విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం,సామాజిక నైపుణ్యాలు పెంపొందించడం కోసం రూపొందించిన కార్యక్రమమే ఆరోగ్య పాఠశాల. నవంబర్ 14 వ తేదీ నుండి అన్ని ఉన్నత పాఠశాలల్లో, కెజిబివి,ఇంటర్ కళాశాలల్లో ప్రారంభించడం జరిగిందనీ,ఒక్కో వారం ఒక్కో అంశాన్ని అమలు చేయనున్నారనీ, 4 వారాల పాటు నిర్వహించే ఈ కార్యక్రమలో ప్రతి సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత,ప్రతి మంగళవారం పోషకాహారం పై అవగాహన , ప్రతి బుధవారం ఒత్తిడి నివారించుకునే మార్గాలు, ప్రతి గురువారం డ్రగ్స్‌కు దూరంగా ఉండడం, ప్రతి శుక్రవారం కాలానుగత వ్యాధుల నివారణ, ప్రతి శనివారం వ్యక్తిత్వ వికాసం ఇలా ఆరు సూత్రాల పై విద్యార్థులకు అవగాహన కలిగించి, విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని రేపటి భావిభారత పౌరులు మీరేనని, చెడు వ్యసనాలకు దూరంగా, మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండి , ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, చదువులో రానిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకొని ఆదర్శవంతంగా నిలవాలని ఏర్పాటు చేసిన ఈ వినూత్న కార్యక్రమం విద్యార్థుల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం స్కాచ్ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ ఢిల్లిలో పద్మశ్రీ డా.దీపక్ పాఠక్,డా.గురుదర్శన్ దన్‌జాల్ వైస్ చర్మన్ స్కాచ్ గ్రూప్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

## బహిరంగ ప్రదేశంలో

# మద్యపానం సేవించడం చట్టరిత్యా నేరం

**- డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు - సిఐ శశిధర్ రెడ్డి**



**మందమర్రి, మార్చ్ 29, సూర్య మేజర్ న్యూస్.** మందమర్రి సర్కిల్ పరిధిలోని రామకృష్ణాపూర్ కాసీపేట, దేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలో మద్యపానం సేవించినా, వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినా కఠిన చర్యలు తప్పవని సిఐ కె శశిధర్ రెడ్డి హెచ్చరించారు. ( మిగితా...2లో )

## ప్రభుత్వ ఆదేశాల మేరకు

# ధ్రువపత్రాల పరిశీలన

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలన సంస్థ –హైదరాబాద్ సి. ఈ. ఓ. ఆదేశాల ప్రకారం జిల్లాలోని సెర్ప్‌లో పనిచేస్తున్న సిబ్బంది ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో సెర్ప్‌లో పని చేస్తున్న సిబ్బంది ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సిబ్బంది పుట్టిన తేదీ, పేరు, తండ్రి పేరు, విద్యార్హతలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి విద్యాధికారి యాదగిరి,అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ,డి.పి.ఎం. ఫైనాన్స్ అన్నాజీ,సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాలోని జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, రహదారి మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణాలలో, ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరిగే చోట వేగ నియంత్రణలను ఏర్పాటు చేయాలని, మంచిర్యాల నుండి వచ్చే దారిలో ఆసిఫాబాద్ పట్టణ ముఖద్వారం వద్ద సుందరీ కరణ పనులు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని, పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన తరగతులు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కారు ఇతర భారీ వాహనాలు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, రహదారులపై ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించేలా అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించాలని, జాతీయ రహదారికి ఇరువైపులా గ్రామాలలో సర్వీస్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసేలా జాతీయ రహదారుల సంస్థ అధికారులు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధాన రహదారుల ప్రక్కన గల విద్యుత్ స్తంభాలపై రేడియం అతికించాలని, జాతీయ రహదారులపై గల డివైడర్ల పై నుండి ఎడ్ల బండ్లు, ద్విచక్ర వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి రామ్ చందర్, రోడ్లు భవనాల శాఖ అధికారి సురేందర్, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శేషరావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కళాకారులకు

## టి.వి., సినీ రంగాలలో అవకాశం కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,మార్చి 29, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని కళాకారులకు టి.వి., సినీ రంగాలలో అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా




కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత్ కల్చరల్ అకాడమీ ఓం సాయి తేజ ఆర్ట్స్ - సంయుక్త నిర్వహణలో జిల్లాలోని వివిధ రంగాల కళాకారులకు టి.వి., సినీ రచయితలకు, దర్శకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని టి.వి. సీరియల్ దర్శకుడు నాగబాల సురేష్ బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కళాకారులకు, క్రీడాకారులకు కొదువ లేదని, కళాకారులు వివిధ రాణిస్తున్నారని అన్నారు. జిల్లాలో టి.వి. సీరియల్, సినిమా షూటింగ్ లకు అనువైన ప్రదేశాలు జిల్లాలో చాలా ఉన్నాయని, జిల్లాలో ప్రాచీన దేవాలయాలు, జలపాతాలు, సింగరేణి గనులు, సిర్పూర్ కాగిత పరిశ్రమ, ప్రాణహిత, పెద్దవాగు పరివాహక ప్రాంతాలు, కొమురం భీం ప్రాజెక్టు వంటి సుందరమైన ప్రదేశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఏ రంగంలోనైనా రాణించాలంటే పట్టుదల, కఠోర శ్రమ ఉంటుందని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. సినీ, కళారంగంలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. వి. సీరియల్ దర్శకులు ప్రేమ్ రాజ్, స్థానికులు డి. రామారావు, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, రాధాకృష్ణచారి, బిట్టు వెంకటేశ్వర్లు, సునీల్, సంతోష్, కళాకారులు పాల్గొన్నారు.

## టీబీ కేస్ బెస్ట్ వర్కర్ అవార్డు అందుకున్న వెంకటమ్మ.

**తలమడుగు,మార్చ్29,సూర్య మేజర్ న్యూస్ :** తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వెంకటమ్మకి టీవీ కేస్ ఉత్తమ వర్కర్ అవార్డు రావడం జరిగింది ఆ అవార్డు పత్రాన్ని జిల్లా పాలనధికారి రాజార్షి షా చేతుల మీదుగా అవార్డును వెంకటమ్మ తీసుకోవడం జరిగింది. కలెక్టర్ తో పాటు డిఎంహెచ్వో నరేందర్ రాథోడ్ రిమ్స్ డైరెక్టర్ తదితరులు ఉన్నారు. ఈ అవార్డు రావడం పై వెంకటమ్మ ఆనందం వ్యక్తం చేస్తూ మరింత సేవలందిస్తానని తెలిపారు.



## ఇంటర్వ్యూ ద్వారా సహాయ ప్రొఫెసర్ల ఎంపిక

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,మార్చి 29, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు బోధన అందించేందుకు ఇంటర్వ్యూ ద్వారా సహాయ ప్రొఫెసర్లను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని అంకుశాపూర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సహాయ ప్రొఫెసర్ల ఎంపిక కొరకు నిర్వహించిన ఇంటర్వ్యూకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలోని వైద్య విద్యార్థిని, విద్యార్థులకు విద్యా బోధన అందించేందుకు సహాయ ప్రొఫెసర్లను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వైద్య కళాశాలల ద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాలలోని వివిధ బ్లాక్‌లను పరిశీలించి, పనులను త్వరగా పూర్తిచేసి వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు, జన్మదిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం కేంద్రాలను

# ప్రారంభించిన ఎస్ ఐ, ఎంపీడీవో

**చింతలమానేపల్లి, మార్చి 29, సూర్య మేయర్ న్యూస్**

మండలంలోని డబ్బా గ్రామంలో ఎక్స్ రోడ్, బారెగూడ దరంపల్లి రోడ్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన రెండు చలివేంధ్రం కేంద్రాలను శనివారం ఎస్ఐ ఇస్లావత్ నరేష్, ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఇస్లావత్ నరేష్ మాట్లాడుతూ యువతకు సేవాగుణం కలిగి ఉండాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సేవా, అంకితభావంతో ముందుండాలని యువకులను కోరారు. పరిసర ప్రాంతాలలో నుండి ప్రయాణించే ప్రజలకు వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు డబ్బా ఎక్స్ రోడ్ కొమురం భీం చౌరస్తా వద్ద బారెగూడ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద చలివేంధ్రాలు ఎర్పాటు చేసిన యూత్ సభ్యులను ఎస్ఐ అభినందించారు. ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రయాణికుల, గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు ఎక్స్ రోడ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కావుడే సాయి కిరణ్, సలహాదారు గుర్లే విలాస్, సభ్యులు కొట్రంగి తిరుపతి, నాగరాజ్, మోహన్, వసంత్, మాజీ సర్పంచ్ రజిత - నారాయణ, నాయకులు దుర్గం విజయ్, నికోడే శ్రీనివాస్, గ్రామస్థులు, భిక్షపతి, బోజయ్య, శంకర్, తిరుపతి గౌడ్, ధోని లింగయ్య, బరిగల శంకర్, అశోక్, శేఖర్, రామయ్య, చంద్రు తదితరులు పాల్గొన్నారు.




### బహిరంగ ప్రదేశంలో

# మద్యపానం సేవించడం చట్టరీత్యా నేరం

## - డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు

### - సిఐ శశిధర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు శనివారం సర్కిల్ కార్యాలయం ఆవరణలో సర్కిల్ పరిధిలో గత వారం రోజులలో డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడి కేసులు కాబడిన 42



మందికి తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాల గురించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడిపితే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడానికి ఆస్కారం ఉందని, తద్వారా ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం లేదా తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. పోలీసులు వివిధ రూపాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న ప్పటికీ కొంతమంది పట్టించుకోకుండా ఇష్టానుసారంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి చిన్నచిన్న విషయాలలో గొడవలు పెట్టుకున్నా, రౌడీ యాక్టివిటీస్ జరిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, మరల ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తుల పైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనట్లు సిఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రామకృష్ణాపూర్ ఎస్ ఐ రాజశేఖర్, మందమర్రి అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంటరానితనం అమానుషం పౌరులంతా ఒక్కటే..తాసిల్దార్ సూర్యప్రకాష్

**తిర్యాని ,సూర్య మేజర్ న్యూస్**

అంటరానితనం ఆమానుషమని తిర్యాణి తాసిల్దార్ సూర్యప్రకాష్ అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల చైతన్యం కొరకు శనివారం




రోజున మండలంలోని గోయగం గ్రామపంచాయతీలో మానవ హక్కుల పరిరక్షణపై గ్రామపంచాయతీ ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం అమానుషం మని పేర్కొన్నారు. సమాజంలో పౌరులంతా ఒకటేనని తెలిపారు పౌరుల మధ్య కుల, మత తారతమ్యాలు ఉండకూడదని తెలిపారు. మానవులంతా ఒకటేనని కలిసిమెలిసి జీవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్, ఎస్ఐ నారాయణ వ్యవసాయ శాఖ అధికారి వినయ్ రెడ్డి, గిర్దావర్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణ్, మాజీ ఉప సర్పంచ్ దుస్స మధుకర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పోలాస రమేష్, గ్రామ పటేల్ భీమ్ రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొనకల్ లో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**జన్నారం, మార్చి 29, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం పొనకల్ మేజర్ పంచాయతీలో అంబేద్కర్ విగ్రహం వద్ద పంచాయతీ కార్యాలయ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దహర్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ నీటిని అధికంగా తాగాలని, అప్పుడే వ్యాధులు ప్రబలే అవకాశం ఉండదని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కార్యదర్శి రాహుల్ , బిల్ కలెక్టర్ అనిల్ లు శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎమ్మార్వో రాజమనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, పంచాయతీ కార్యదర్శి రేగొండి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### వేసవిలో నీటి ఎద్దడి లేకుండా

## పగడ్బందీ చర్యలు చేపట్టాలి

### - అధికారుల రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**జన్నారం, మార్చి 29, సూర్య మేజర్ న్యూస్ :** గ్రామాల్లో వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. జన్నారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల అధికారుల రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని, ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుంటే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా మండల సమస్యలను ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల కార్యదర్శులు పరిష్కరించాలని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా ఉండాలని, లేకుంటే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ విషయాన్ని సంబంధిత కాంట్రాక్టర్లు కూడా గుర్తుంచుకోవాలన్నారు. అభివృద్ధి పనులపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. ముందుగా జన్నారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ భవన్లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన లబ్ధిదారులకు కుట్టు మిషన్లను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా మహిళలనుద్దేశించి బొజ్జు పటేల్ మాట్లాడుతూ స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని, మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు స్వశక్తితో అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మండలంలోని రోటి గూడ, అల్లినగర్, దొంగ పెల్లి గ్రామాలలో బొజ్జు పటేల్ పర్యటించారు. ఆ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఇన్చార్జి ఎంపీవో జలంధర్, ఐకెపి ఏపీఓ రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, జిల్లా మండల నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, ఏనుగు సుభాష్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, మహమ్మద్ రియాజుద్దీన్, మచ్చ శంకరయ్య, ముత్యం సతీష్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

### ఏప్రిల్ నుండి బీడీ కార్మికులకు పెరిగిన

## కరువుభత్యం అమలు చేయాలి

### - ఎస్ గంగన్న, టి యూ సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి.

**లక్ష్మణచందా,మార్చి 29, సూర్య మేజర్ న్యూస్** బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ 1వ తేదీ నుండి,అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మణచందా మండల్ చామన్



పల్లి గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పెరిగిన (వి డి ఏ) కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా సహాయ సహాయకార్యదర్శి ఎస్.గంగన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ఏప్రిల్ 1వ తేదీ నుండి పెరిగిన కరువు భత్యం వెంటనే అమలు చేయాలని బీడీ పరిశ్రమల యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. (వీడీఏ )కరువు భత్యం 104 పాయింట్లు పెరిగిందని, పాయింట్ కు పది పైసల చొప్పున 10 రూపాయల 40 పైసలు,దీని ప్రకారం వేయి బీడీలకు మొత్తం కూలీ రేటు 261.97పైసలు అవుతుందన్నారు. నెలసరి ఉద్యోగులకు చాటల్ వారికి బట్టీ వాళ్లకు, నెలకు రూ" 312/–లు,బీడీ ప్యాకర్లకు రోజుకు 10రూపాయల 40 పైసల చొప్పున పెరిగిందన్నారు. యాజమాన్యాలు అలసత్వం ప్రదర్శిస్తే, కరువు భత్యం అమలు కోసం బీడీలు చుట్టే కార్మికులు నెలసరి జీతాల ఉద్యోగులు, బీడీ ప్యాకర్లు ఆందోళనకు సిద్ధం కావాలని బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ముత్తవ్వ,భోజవ్వ,లక్ష్మి,పోసాని,గుండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**బెల్లంపల్లి, మార్చి 29, సూర్య మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బెల్లంపల్లి



టిడిపి పట్టణ అధ్యక్షుడు టీ. మణి రామ్ సింగ్ టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తన హయంలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాడని ఇంతే కాకుండా బడుగు బలహీన వర్గాలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధం, జనత వస్త్రాలు మండల పటేల్ పట్వారి వ్యవస్థలకు రద్దు చేయడం జరిగినదని, బీసీలకు 33 శాతం రిజర్వేషన్, డ్వాక్రా గ్రూపులు సింగరేణిలో పరుగు పందెం ద్వారా ఉద్యోగాలు నియమించాడని దాదాపు 30 నుండి 40 వేల వరకు కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడని కొనియాడారు. నాడు నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన పథకాలు నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అమలు చేయలేకపోతున్నదని, కాబట్టి తెలంగాణ ప్రజలు కీర్తిశేషులు నందమూరి తారక రావు ఆశయాలను స్మరించుకొని తెలుగుదేశం పార్టీని, భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో గెలిపించాలని, ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సాలిగామ సాగర్, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, కొత్తూరి నారాయణ, పుల్లూరు పోశం, మేకల రాజయ్య, మాదాసి గోపాల్, బొల్లు సత్యనారాయణ, గైని తిరుపతి, పెండ్యాల శ్రీనివాస్, వెంకటేశ్వర గౌడ్, రామగోని గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు జిల్లాలో చోటు లేదు

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### - ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం.

**ఆదిలాబాద్, మార్చి 29, సూర్య మేజర్ న్యూస్ :** అదిలాబాద్ ( ఇచ్చోడ) మండలం కేంద్రంలో 290 క్వింటళ్ల ప్రభుత్వ



రాయితీ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల పరిధిలో 600 క్వింటళ్ల రాయితీ బియ్యాన్ని పట్టుకోగా అందులో 580 క్వింటాల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం ఇచ్చోడా కేంద్రం నందు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నిందితులపై తగు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శనివారం ఇచ్చోడ ఎస్సై తిరుపతి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇచ్చోడ కేంద్రం నందు బోధన్ నుండి ఆదిలాబాద్ వస్తున్న లారీని ( టీఎస్ 01 యు సి 7019) తనిఖీ చేయగా అందులో 290 క్వింటల ప్రభుత్వ రాయితీ బియ్యం లభించిందని తెలిపారు. డ్రైవర్ సిడం మోతిరామ్ వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం స్వాధీనం చేసుకున్న 290 క్వింటాళ్ల రాయితీ బియ్యం కేసు నందు కీలకంగా ఉన్న ఇద్దరు వ్యక్తుల వివరాలు వి వెంకటరాజు రైస్ మిల్ ఓనర్, ఆదర్శనగర్ ఆదిలాబాద్. ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని కొనుగోలు చేసే వ్యక్తి. కవు ప్రభాకర్ రెడ్డి బోధన్ ప్రభుత్వ బియ్యాన్ని సరఫరా చేసే వ్యక్తిపై మరో ముగ్గురిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం స్వాధీనం చేసుకున్న 290 క్వింటల రాయితీ బియ్యం తరలిస్తున్న వాహన డ్రైవర్ మహమ్మద్ యూసఫ్ అహ్మద్ ఆదిలాబాద్.పై కేసు నమోదు చేశామని అన్నారు.అక్రమ రవాణా మరియు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వీటిని అరికట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఇచ్చోడా పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

### ప్రజా సేవా కేంద్రం ఆధ్వర్యంలో

## చలివేంద్రం ప్రారంభం.

**బేల, మార్చి 29, సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రజా సేవా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రంని బేల మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే మార్కెట్ వైస్ చైర్మన్ విలాస్ పాటిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గట్లేవార్ రవి మాట్లాడుతూ చలి వేంద్రం ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేశామని అన్నారు. వేసవి ఎండల దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం దాహం తీర్చేందుకు వీలుగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సామ రూపేష్ రెడ్డి, నాయకులు విట్టల్ దేవుతడే,నానాజీ పాటిల్, అవినాష్ గోడే తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ హైకోర్టు ఉమెన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా చమన్ పెల్లి వాసి ఎన్నిక

**లక్ష్మణ చందా, మార్చ్ 29,సూర్య మేజర్ న్యూస్.** తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల్లో లక్ష్మణ చందా



మండలం చామనపల్లి గ్రామానికి చెందిన ఎన్ టి లావణ్య ఉమెన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు.రాష్ట్రానికి ఉన్నతమైన హైకోర్టులో మెంబర్ గా మండల వాసి గెలవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### ఆత్మీయ సమ్మేళనం

**మావల ,మార్చ్ 29, సూర్య మేజర్ న్యూస్** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,న్యాయవాది అయిన మంగేశ్ దేవతాడే ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నేడు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో వారికి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి



కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మంగేష్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, సంజయ్ గౌలె తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డు దరఖాస్తు గడువు పొడిగింపు

**బెల్లంపల్లి, మార్చి 29, సూర్య మేజర్ న్యూస్:**

పదవి విరమణ పొంది ఇప్పటి వరకు (సిర్పిఎంఎస్) హెల్త్ కార్డు లేని సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు దరఖాస్తు చేసుకొనేందుకు యాజమాన్యం అవకాశం కల్పించిందని అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గతంలో మార్చి నెల 31వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఇచ్చారన్నారు. కాగా ప్రస్తుతం ఏప్రిల్ 15వ తేది వరకు పొడిగించినట్లు చెప్పారు. కావున విశ్రాంత ఉద్యోగులు సంబందిత గనులు, విభాగాల్లో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

## పూర్తైన బెజ్జూర్ వారసంత వేలం

**బెజ్జూర్,మార్చి 29,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ వారసంతను శనివారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 2025-26 సంవత్సరానికి ప్రత్యేక అధికారి అబ్దుల్ నదీమ్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి తుకారాం వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాటలో ముగ్గురు పాల్గొనగా సామల వెంకటేశం రూ.3,30,000/-లఘు వారసంతను దక్కించుకున్నారు.

## ఏప్రిల్ మాసాన్ని మహానుభావుల మాసంగా జరుపుకుందాం

**బెల్లంపల్లి, మార్చి 29, సూర్య మేజర్ న్యూస్:**

మన దేశంలో వేలాది సంవత్సరాలుగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో అంటరాని తనం పేరుతో అణిచివేయబడి, విద్యకు,సమాజానికి దూరంగా విసిరివేయబడి, మన జాతులను పశువుల కన్న హీనంగా చూసే ఈ సమాజంలో ఆత్మ గౌరవంతో తల ఎత్తుకొని తిరగడానికి కారణం మన మహనీయుల త్యాగ ఫలితమే, ఆ మహనీయుల పుట్టిన రోజు ఏప్రిల్ మాసం కావడం వలన ఈ ఏప్రిల్ మాసంను మహానుభావుల మాసంగా జరుపుకుందాం ఆ మహానుభావులను స్మరించుకుందాం వారి త్యాగాల చరిత్రను భావితరాలకు అందిద్దాం అని దళిత సంఘాల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, అధ్యక్షుడు చిలుక రాజనర్సు అన్నారు.భారత దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5, సామాజిక విప్లవ కారుడు సంగా సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పులే ఏప్రిల్ 11, అణగారిన వర్గాల హక్కుల ప్రదాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14 జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బెల్లంపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించడం కోసం 31వ తేదీ సోమవారం రోజున ఉదయం ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మహానుబావుల జయంతి వేడుకల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడమైనది. కావున ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ అన్ని కుల సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మీ అమూల్యమైన సలహాలు సూచనలు చేసి మహానుభావుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుటకు సహకరించగలరని అన్నారు.

## టీఎన్జీవో సహకార సంఘం డైరీ ఆవిష్కరణ.

**మంచిర్యాల టౌన్, మార్చ్ 29,సూర్య మేజర్ న్యూస్:**

టీఎన్జీవో అనుబంధం సంస్థ సహకార సంఘం మంచిర్యాల డైరీ ని శనివారం ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి మోహన్ డి సి ఓ, మంచిర్యాల టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఏవిఆర్డి ప్రసాద్,కార్యదర్శి చంద్రకళ, సహకార సంఘం సభ్యులు, తదితరులు పాలుగోన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో నూతన కోర్సులను ఏర్పాటు చేయాలని డీఐఈఓకు వినతి

**నిర్మల్,మార్చ్ 29,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో 2025వ విద్యా సంవత్సరం నుంచి హెచ్.సి.ఇ.సి కోర్సును ప్రవేశపెట్టాలని కోరుతూ నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురామ్ కు నిర్మల్ జిల్లా ఇంటర్మీడియట్ చరిత్ర అధ్యాపకులు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా కళాశాలలో ఆధునిక కోర్సులను అందించకపోవడంతో విద్యార్థుల చేరిక తగ్గిపోతుందన్నారు.కావున మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.

**మంచిర్యాల టౌన్, మార్చ్ 29,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం శనివారం మంచిర్యాల పట్టణంలోని జడ్పీహెచ్ ఎస్ బాయ్స్ స్కూల్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి పి పి లో ఆర్ ఓ ఆర్ ప్రకారం ఎస్సీ, ఎస్టీలను ఉద్యోగాలలోకి తీసుకోవాలి
## ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను అవమానపరిస్తే సహించేది లేదు
## పవర్ మేక్ హెచ్ ఆర్ మీద అహగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ ఎస్టీ చైర్మన్ వెంకటయ్య.

**మంచిర్యాల(జైపూర్) సూర్య మేజర్ న్యూస్ :**

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా వివిధ పదవులు ఉద్యోగాలు అనుభవిస్తూ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన అనేక ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో ఎస్సీ ఎస్టీలు కిందిస్థాయి ఉద్యోగులుగా చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్నామని శనివారం జైపూర్ పవర్ ప్లాంట్లోని సింగరేణి కార్యాలయంలో ఎస్టిపిలో సింగరేణి పవర్ మేక్ వంటి వివిధ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పవర్ ప్లాంట్ లో ఉన్న సింగరేణి పవర్ మేక్ వంటి ఇతర కాంట్రాక్ట్ కంపెనీలలో విధులు నిర్వహిస్తున్న ఎగ్జిక్యూటివ్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఎస్సీ ఎస్టీలు ఎంతమంది ఉన్నారని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అర్హతలు ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు అవసరమైతే స్కిల్ డెవలప్మెంట్లో భాగంగా శిక్షణలు ఇచ్చి వారిని ఉన్నత ఉద్యోగాల్లోకి తీసుకోవాలని సూచించారు. పవర్ ప్లాంట్ ఏర్పాటులో భూములు కోల్పోయిన భూనిర్వాసితుల కుటుంబాలకు మనం ఏం చేసిన తక్కువ నేనని జీవో నెంబర్ 59 ప్రకారం ఎస్సీ ఎస్టీల పిల్లలను భూ నిర్వాసితులను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యత పవర్ ప్లాంట్ తీసుకోవాలని పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు. భూములు కోల్పోయిన ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఆయా గ్రామాలలో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని అధికారులకు సూచించారు. భూనిర్వాసితుల పిల్లలకు కంపెనీలోని ఉద్యోగాలు కల్పించాలని, ఉద్యోగాలు కల్పించే విషయంలో వివిధ కంపెనీలు, వివిధ సంస్థలు రిజర్వేషన్ పద్ధతిని పాటించాలని కోరారు. పవర్ మేక్ కంపెనీ హెచ్ఆర్ సరిగా ఎస్సీ ఎస్టీల ఉద్యోగాల వివరాలు చెప్పనందున పూర్తి సమాచారం అందించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న అధికారులు మండలంలోని నిరుద్యోగస్తులు ప్రిపరేషన్ కావడానికి పవర్ ప్లాంట్లో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ విగ్రహాన్ని పవర్ ప్లాంట్ ప్రధాన గేటు ముందు ఏర్పాటు చేయాలని చైర్మన్కి వినతి పత్రం అందజేశారు. దీనిపైన సానుకూలంగా స్పందించిన చైర్మన్ సింగరేణి సంస్థ సీ అండ్ ఎండి తో మాట్లాడి తప్పకుండా గ్రంథాలయం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తాననిఅన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను అవమానించరాదని ,ఎస్సీ ,ఎస్టీలకు అన్ని విషయాలలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి పి పి ఈ డి శ్రీనివాస్., శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్., డిజిఎం పంతుల నాయక్., ఎస్ ఓ టు ఈడి ప్రభాకర్. ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీలాదేవి రాంబాబు నాయక్ లక్ష్మీనారాయణ ప్రవీణ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి.

**కాగజ్నగర్, మార్చ్ 29 ,సూర్య మేజర్ న్యూస్.**

కాగజ్నగర్ పట్టణంలోని సెంట్ క్లారిటీ పాఠశాలపై నిన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణల నేపథ్యంలో శనివారం కాగజ్నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ పాఠశాలను సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ బీజు జోసెఫ్ ని ఫీజులు చెల్లించని విద్యార్థులను ఆరుబయట నిలబెట్టడంపై ప్రశ్నించగా తాము విద్యార్థులను ఎవరిని కూడా బయట నిలబెట్టలేదని దాదాపు 200 మంది విద్యార్థులు ఇప్పటివరకు ఫీజులు చెల్లించలేదని, ఫీజుల విషయమై విద్యార్థులను అడగడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థులను ఆరుబయట నిలబెట్టకుండా, ఫీజుల విషయమై తల్లిదండ్రులను ఫోను ద్వారా అడగాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన శుద్ధ నీటి ప్లాంటును మరియు మరుగు దొడ్లను పరిశీలించారు.

## బలవంతంగా వాహనాలు ఆపి భయభ్రాంతులకు గురి చేస్తే కేసులు చేస్తాం

**నేరడిగొండ మార్చి 29 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద గత గురువారం రోజున ఉదయం ఎనిమిది గంటల సమయంలో హైవే మీద వాహనాలను బలవంతంగా ఆపుతున్నారని సమాచారం అందగా మండలం పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా రోల్ మాముడా టోల్ ప్లాజా వద్ద ఎటువంటి అధికారం లేకుండా మహారాష్ట్ర నుండి నిజాంబాద్ వెళ్తున్న ఎద్దుల వాహనాలను అక్రమంగా అడ్డుకొని డ్రైవరు జావిద్ ఖాన్ జుబేధర్ ఖాన్ బెదిరిస్తూ లారీలో ఎద్దులుగాకావు ఆవులు ఉన్నాయని లారీలు ఎక్కిస్తూ లారీ డ్రైవర్లను కొట్టడానికి వెళుతూ భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు భయభ్రాంతులకు గురి చేసిన వారిపై చట్టరీత్య కేసులు చేస్తామని సీఐ భీమేష్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

## ఉగాది పండుగకు సిద్ధం చేసుకుంటున్న విశ్వబ్రాహ్మణులు.

**దస్తురాబాద్,మార్చ్ 29 సూర్య మేజర్ న్యూస్ :**

ఉగాది పండుగ వచ్చిందంటే విశ్వబ్రాహ్మణులకు పెద్ద పండుగ ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో పూజలు చేస్తుంటారు. పండుగకు ఒకరోజు ముందే విశ్వబ్రాహ్మణుల పనిముట్లను శుభ్రం చేసుకుని, పూజకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేసి ప్రతి ఇంటిలో దేవుడిని ప్రతిష్టించి వారం రోజులపాటు నిరంతరం ప్రత్యేక పూజలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతి గ్రామంలో చిన్న పిల్లలకు ఉగాది పండుగ రోజున కుడుకలు, ఇతర సామాగ్రితో అల్లిన కుడకల పేర్లను చిన్నారుల మెడలో వేస్తుంటారు.గ్రామంలోని ప్రతి కిరాణం దుకాణంలో కొడుకుల పేర్లను చిన్నారులకు వేసేందుకు సిద్ధం చేస్తూ దుకాణాలలో తోరణాలుగా వేస్తూ ఉంటారు. ఉగాది పండుగ అంటే గ్రామాలలో మర్రి ఆకులలో ఇస్తార్లు కుట్టి మర్రి ఆకుతో దేవుడిని ప్రతిష్టించి, గుమగుమలాడే వంటకాలతో నైవేద్యంగా బూరెలను చేసి నైవేద్యాన్ని దేవుడికి అందించి, ప్రత్యేక పూజలు చేస్తారు.గ్రామాలలోని ప్రధాన దేవాలయాలలో ఆ గ్రామ అర్చకులతో పంచాంగ శ్రవణం,ఉగాది పచ్చడి పెడుతుంటారు.

## శిశు మందిర్ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

**భైంసా టౌన్,మార్చ్ 29,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్రనిలయం పులేనగర్ పాఠశాలలో ముందస్తుగా తెలుగువారి పండుగ ఉగాది నూతన సంవత్సరాన్ని ఉగాది పచ్చడితో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఉగాది పచ్చడిని తయారుచేసి పిల్లలకు,ఉపాధ్యాయులకు పంచడం జరిగింది.అనంతరం ఉగాది పండుగ యొక్క విశిష్టతను పిల్లలకు తెలియజేయడం జరిగింది.ఉగాది పండుగ హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం చైత్ర మాసంలో మొదటి రోజున జరుపుకుంటారని, 'యుగాది' అనే పేరు 'యుగ' మరియు 'ఆది' అనే రెండు సంస్కృత పదాల నుండి ఉద్భవించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాతాజీలు,ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తేదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మందమర్రి, మార్చ్ 29, సూర్య మేజర్ న్యూస్.**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మందమర్రి పట్టణంలో పార్టీ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల ముందర గల పార్టీ జెండా వద్ద శనివారం ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేకు కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ మాట్లాడుతూ పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. కూడు, గూడు, నీడ ప్రతి పేదవారికి అందాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఇలాంటి కష్టాలు వచ్చినా తెలుగుదేశం పార్టీ ఎదుర్కొని నిలబడిందని, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేసి



కేవలం 9 నెలలోనే అధికారం చేపట్టి రైతులు రాజులుగా మారాలని మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించాలని ఎన్నో సంస్కరణలు చేసిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఈ సందర్బంగా ఎన్టీఆర్ ను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అలాగే రానున్న రోజుల్లో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో తెలుగు యువత రాష్ట్ర నాయకులు సాగర్ వాసాల, బైరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఆర్ జయ సుకన్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు, మహిళ పట్టణ ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య, భాగ్యలక్ష్మి, పారుపల్లి శ్రీను, జె స్వామి, చాట్లపల్లి రాజేష్, చోటు, సత్యనారాయణ, నల్లపు లింగయ్య, కళావతి, రమాదేవి, సరోజ, బానక్క, రాణి, అమృత, రాజేశ్వరి, సన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.